AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: sp.tg@ssssoindia.org

**Cir.No.05/2025/SP/TS** **Date: 23-01-2025**

# శ్రీ సత్యసాయి వేద సేవా పురస్కారము

**ఆత్మీయ జిల్లా/ కార్య నిర్వాహక అధ్యక్షులకు,**

**ప్రేమపూర్వక సాయిరాం.**

**ప్రతి సంవత్సరము ఉగాదికి వేద పండితులను గుర్తించి సన్మానించుకోవటము సంస్థలో మనకు స్వామి ఇచ్చిన మహద్భాగ్యము.**

## పురస్కారములు ఇవ్వటానికి సంస్థ కార్యకర్తలకు కింది విధానము సూచించబడినది :

1. **ప్రతి వేద పండిత దంపతులకు పట్టుబట్టలు, ఒక మొమెంటో, ఒక ప్రశంసా పత్రము, ఒక శాలువ. (– రాష్ట్ర విభాగముతో జిల్లా కార్యకర్తలు సమన్వయపరచుకోవాలి )**
2. **ఒక్కొక్కరికి పారితోషికము, పూలు, పండ్లు, పసుపుకుంకుమలు స్వీటు, హాటు, తాంబూలము. (– సమితుల పరిధిలో సమన్వయము చేసుకోవాలి)**
3. **లోకల్ గా వారిని పిక్ అప్ మరియు డ్రాప్ చెయ్యడము.**
   **(– సమితుల పరిధిలో సమన్వయము చేసుకోవాలి)**

## వేద సేవా పురస్కార గ్రహీతలను ఎంపిక చేసుకోవడానికి కొన్ని సూచనలు :

- ✓ **వీలయినంత వరకు జిల్లా పరిధిలో ఉన్నవారు అయి ఉండాలి.**
- ✓ **స్వామి సందేశములకు అనుగుణముగా సమాజ సేవలో ముందున్నవారు.**
- ✓ **వేద పాఠశాలలో ఉన్నవారు.**

- ✓ బహుముఖ ప్రజ్ఞ కలిగిన వేద ఘనాపాఠులు.
- ✓ వేద విజ్ఞాన వ్యాప్తికి కృషి చేస్తున్నవారు.
- ✓ ఆర్థిక సహాయసహకారములు కావలసి ఉండవచ్చు.
- ✓ వీలయినంతవరకు స్వామి సంస్థలతో అనుబంధమున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వగలరు. మిగతా వారిని కూడా తదుపరి తప్పక పరిగణనలోకి తీసుకోవాలి.

## పురస్కార గ్రహీతలను నమోదు చెయ్యటము :

- ✓ పురస్కార గ్రహీతల ప్రజ్ఞా వివరములు రాష్ట్ర వేదము ఆక్టివిటీ ఇంచార్జికి ఫిబ్రవరి 15 లోపు పంపించుట, పండితుల ఎంపికకు ముందు శ్రీ ఫణీంద్ర (9642622662) గారితో సమన్వయము చేసుకోవాలి.
- ✓ జిల్లా పరిధిలో వేద పండితులను గుర్తించి వారికి సన్మానసభ విధివిధానములు తెలియపరచాలి.
- ✓ వారు ఆ రోజు 5-10 నిమిషములు వేద ఆశీర్వచనము చెయ్యాలని చెప్పాలి.
- ✓ తేదీ, సన్మాన సభాస్థలి అడ్రస్సు, సమయము మున్నగు వివరములు వారికి చెప్పి వారి అనుమతి తీసుకోవాలి.
- ✓ జిల్లాలోని అన్ని సమితుల వారు జిల్లా అధ్యక్షులవారి ద్వారా మాత్రమే నమోదు నిర్ణయము తీసుకొనవలెను.

## సన్మాన సభ నిర్వహించుకోవడానికి సూచనలు :

- ✓ వీలయితే తూర్పుకి, భజనహాలు అయితే మధ్యలోకి కూర్చోపెట్టాలి ఒక ప్రక్కకు/మూలకు కాకుండా కూర్చో పెట్టాలి.
- ✓ ముందు ఎంచుకున్న భక్తుల దంపతులు వచ్చి సత్కరించాలి (మగవారిని మగవారు. ఆడవారిని ఆడవారు)
- ✓ కార్యక్రమం జరుగుతున్నంతసేపు మంగళ వాయిద్యములు (సన్నాయి మేళము) ఉండాలి.

ఒక్కొక్క దంపతులను క్రింది విధముగా సత్కరించుట.

1. ఒక్కొక్క దంపతులును కూర్చోపెట్టుట.
2. వేదపండితుల గురించి వివరములు, వారి చదువు, తల్లితండ్రులు, వృత్తి విశేషములు, సేవానిరతి మొదలగు వివరములు ముందుగా తెలుసుకున్నవి మైకులో చదువుట.
3. తదుపరి దంపతులపై పన్నీరు జల్లుట. కుంకుమ బొట్టు పెట్టుట.
4. తదుపరి దంపతులకు గంధము చేతులకు పూయుట.
5. దంపతులను దండలతో అలంకరించుట.
6. దంపతులకు పట్టు బట్టలు పెట్టుట (రాష్ట్ర విభాగము నుంచి ఇచ్చినవి)
7. శ్రీ సత్యసాయి రక్షణ కవచముతో (శాలువ) సత్కరించుట (రాష్ట్ర విభాగము నుంచి ఇచ్చినవి)
8. తదుపరి వేద పండితునకు జ్ఞాపిక, సంభావన, మహిళకు పూవులు ఫలములు, పసుపు కుంకుములు, స్వీటు హాటులతో తాంబూలము ఇచ్చుట. (సమితి పరిధిలో సమాయత్త పరచుకున్నవి)

✓ అందరు దంపతులను సత్కరించిన తరువాత

1. ఒక్కొక్క వేద పండితుని చేత వారి వేద శాఖా పరముగా "వేద ఆశీర్వచనము" చేయించుట
2. అందరు పండితులు కలసి వేద ఆశీర్వచనము చేయుట

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావు